

ఉప్పరగూడెంలో ఇంటింటా ప్రచారంలో కారు గుర్తుకు ఓటు వేయాలని నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలే..

- వారెంటీ, గ్యారెంటీ లేని వాగ్దానాలు మనకొద్దు
- కేసీఆర్‌తోనే సబ్బండ వర్గాల సంక్షేమం
- అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌ను ఆదరించాలి
- పాలకుర్తి దేవస్థానం, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ

పెద్దవంగర, అక్టోబర్ 30: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు వస్తాయని, ఆలోచించి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించే బీఆర్ఎస్‌ను ఆదరించాలని పాలకుర్తి దేవస్థానం, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పరగూడెం, రెడ్డికుంట తండా జీపీల్లో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈదురు ఐలయ్య, శ్రీరాం సంజయ్‌తో పాటు నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డప్పుచప్పుళ్లతో విస్తృతంగా ప్రచారం చేపట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నిరుపేదల అభివృద్ధే ధ్యేయంగా మ్యానిఫెస్టోను ప్రవేశపెట్టారని, రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా, 24 గంటల విద్యుత్, సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందించే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ ఎన్నిక ఆరు గ్యారెంటీలతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని, ఆ పార్టీ నాయకులకే గ్యారెంటీ లేక కొట్టుకుంటున్నారని ఎద్దేవ చేశారు. అభివృద్ధి ప్రదాత, నిత్యం ప్రజల మధ్య ఉండే బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి దయాకర్‌రావును కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జులు గోపాల్‌రావు, సోమేశ్వర్‌రావు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ సోమారెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాస్, రవీందర్‌నాయక్, మాజీ జడ్పీటీసీ కమలాకర్‌నాయక్, మండల మాజీ అధ్యక్షుడు యాదగిరిరావు, సోమనర్సింహారెడ్డి, నాయకులు సుధీర్‌కుమార్, సునీల్‌రెడ్డి, వెంకన్న, సమ్మయ్య, షరఫుద్దీన్, సోమయ్య, శ్రీనివాస్, సోంమల్లు, వేణుసాగర్, యూత్ నాయకులు హరీశ్‌యాదవ్, అనుదీప్, మహిళలు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించాలి

- కంఠాయపాలెం క్రికెట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్
- ప్రారంభించిన మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు, అక్టోబర్ 30: గ్రామీణ క్రీడలతో పాటు క్రికెట్ వంటి అంతర్జాతీయ క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో క్రికెట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సిరిపాటి ముకేశ్, కల్యాణి నగేశ్ ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి టోర్నమెంట్‌ను ఏర్పాటు చేయగా మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కొద్దిసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో క్రీడలకు గుర్తింపు, గౌరవం దక్కాయన్నారు. మన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని చెప్పారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి మాత్రమే కాక కెరీర్‌ను ఎంచుకున్న వాళ్లకి అద్భుతమైన భవిష్యత్‌ను అందిస్తాయన్నారు. ఇందుకు క్రీడలు, క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసి మంచి అవకాశాలు కలిగిస్తాయని, క్రీడల్లో పాల్గొన్న వారు జాతీయస్థాయిలో గొప్ప క్రీడాకారులుగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

# బీఆర్ఎస్‌కు గ్రామాల్లో ఆదరణ

దేవరుప్పుల, అక్టోబర్ 30: పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా శరవేగంగా జరిగిన అభివృద్ధి, ఇంటింటికీ అందిన సంక్షేమ ఫలాల మూలంగా గ్రామాల్లో బీఆర్ఎస్‌కు ఆదరణ తగ్గలేదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పర్వతగిరిలో మంత్రి నివాసంలో దేవరుప్పులకు చెందిన కాంగ్రెస్ దళిత యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అరవై ఏండ్ల శనిని పారదోలి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించారన్నారు. కాంగ్రెస్ నాయకులను ప్రజలు విశ్వసించడం లేదన్నారు. దీంతో కాంగ్రెస్ క్యాడర్ ఆ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. దీంతో కాంగ్రెస్ పక్షాన అభ్యర్థులు కరువు ఏర్పడిందన్నారు. పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామన్నారు.

# పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలి



జనగామలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మేకల రాంప్రసాద్

## జనగామ మున్సిపల్ వైస్ చైర్మన్ రాంప్రసాద్

జనగామ చౌరస్తా, అక్టోబర్ 30 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణ కేంద్రంలోని 23వ వార్డు బీరప్ప గుడి ఏరియాలో పల్లాకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలు, బడుగు, బలహీనవర్గాల కోసం సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాంప్రసాద్ ఓటర్లకు వివరించారు. ప్రతి ఇంటికి బీఆర్ఎస్ ఎన్నికల మానిఫెస్టో కర పత్రాలను పంపిణీ చేశారు. రాంప్రసాద్ మాట్లాడుతూ పల్లాకు ప్రజల ఆశీర్వాదం ఉందని, ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తారని తెలిపారు. ఇందుకు బీఆర్ఎస్ శ్రేణులు నిరంతరం కృషి చేయాలన్నారు. 23వ వార్డు అధ్యక్షుడు కుమార్, ప్రధాన కార్యదర్శి పంతులు అరుణ, సోషల్ మీడియా ఇన్‌చార్జి మహేశ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలి



పాలకుర్తిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు
- ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి

పాలకుర్తి, అక్టోబర్ 30 : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. మండల ఇన్‌చార్జి, బీఆర్ఎస్ పార్టీ బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సోషల్ మీడియా ఇన్‌చార్జిలు, యూత్ నాయకులు, మహిళలు కలిసి ఆయా గ్రామాల్లో వేర్వేరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పస్నూరి నవీన్‌కుమార్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు యాకాంతారావు, మండల ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగు నీరు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, ఆసరా పింఛన్లు ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిందన్నారు. దేవాలయ అభివృద్ధికి మంత్రి ఎనలేని కృషి చేశారన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందని చెప్పారు.

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. గడపగడపకూ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో పాలకుర్తి, ఏఎంసీ చైర్మన్ ముస్కు రాంబాబు, కొడకండ్ల ఏఎంసీ మాజీ చైర్మన్ రాఘవరావు, సర్పంచ్ బుర్కు కుమార్, ఉప సర్పంచ్‌లు రవి, కూనూరు కృష్ణమూర్తి, గ్రామ అధ్యక్షులు కడుదుల కర్ణాకర్‌రెడ్డి, రమేశ్‌రావు, చింతకింది ఉపేందర్, కూనూరు మధూ గౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు సర్వర్‌ఖాన్, సోమేశ్వర్‌రావు, బండి కొండయ్య, కమ్మగాని వెంకటేశ్, కమ్మగాని రమేశ్, కృష్ణ, దొంతమల్ల గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బస్వ మల్లేశ్

# కడవెండిలో బీఆర్ఎస్‌కు ఎదురు లేదు

దేవరుప్పుల : కడవెండిలో బీఆర్ఎస్‌కు ఎదురు లేదని, ప్రజలంతా దయన్న వెంటే ఉన్నారని పార్టీ మాజీ మండలాధ్యక్షుడు బస్వ మల్లేశ్ అన్నారు. గ్రామంలో బీఆర్ఎస్ బూత్ లెవల్ ఎంపిక సమావేశం దొడ్డి కొమురయ్య స్మారక భవనంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మండల నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి హాజరై మాట్లాడారు. కార్యకర్తలు సమన్వయంతో పని చేసి దయాకర్‌రావుకు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి మనోహర్‌రావు, చామల విక్రంరెడ్డి, కొల్లూరు సోమయ్య, కోతి ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, రైతు బంధు గ్రామ కోఆర్డినేటర్ లీనారెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ నక్క రమేశ్, ఏఎంసీ డైరెక్ట భిక్షపతి, పార్టీ అధికార ప్రతినిధి హనుమంతు, రత్నాకర్‌రెడ్డి, సాయిలు, రఫేల్‌రెడ్డి, అంజిరెడ్డి, ఉప సర్పంచ్ కే నాగేశ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మల్లేశ్ పాల్గొన్నారు.



పురస్కారం అందుకుంటున్న సత్యనారాయణ

# పాలకుర్తి కవులకు విశిష్ట సేవా పురస్కారం

పాలకుర్తి, అక్టోబర్ 30 : కళ, సాహిత్య, సంస్కృతి రంగాల్లో చేసిన సేవలకు పాలకుర్తికి చెందిన సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు, కవి డాక్టర్ రాపోలు సత్యనారాయణ, బమ్మెర గ్రామానికి చెందిన పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు, కవి మాన్యపు భుజేందర్ విశిష్ట సేవా పురస్కారం అందుకున్నారు. ఆదివారం జనగామలో కవి రచయిత కొలిపాక బాలయ్య 85వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఓ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ వారికి పురస్కారాలను ప్రదానం చేసి శాలువాలతో సన్మానించారు.

# బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

కొడకండ్ల, అక్టోబర్ 30 : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోసం, లక్ష్మక్కపల్లి గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రచారాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింధె రామోజీ ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించారు. దీనిపై ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, టీఎస్ఈజీసీ సభ్యుడు అందె యాకయ్య, మార్కెట్ చైర్మన్ పేరం రాము, ఎంపీపీ ధరావత్ జ్యోతి, ఎన్నికల ఇన్‌చార్జి భానూ కిరణ్, వెంకటేశ్వర్‌రావు, పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి అసిఫ్, యూత్ మండల అధ్యక్షుడు దేశగాని సతీశ్, దేవస్థాన డైరెక్టర్ కోటగిరి కుమార్ పాల్గొన్నారు.